నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం, ఫిబ్రవరి 02 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు



2025 -2026

# ఏపీ సమగ్రాభివృద్ధికి సహకారం అందించేలా కేంద్ర బడ్జెట్

## కేంద్ర బడ్జెట్ పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**సంక్షేమం - సంస్కరణలు సమపాళ్ళుగా, వికసిత్ భారత్ లక్ష్యంగా ఈరోజు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశం పై ఆయన 'ఎక్స్' ట్వీట్ ద్వారా స్పందించారు.**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

వ్యవసాయం, రైతాంగ, పారిశ్రామిక, సైన్స్, టెక్నాలజీ, ఔషధ, విమానయాన, మౌలిక రంగాల్లో సమూల మార్పులు చేస్తూ పేదరికం తగ్గించే దిశగా, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే దిశగా, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా బడ్జెట్ రూపొందించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదాయ పన్ను మినహాయింపు 12 లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం మధ్యతరగతి ఉద్యోగులకు భారీ ఊరటగా నిలిచిందన్నారు. ఒకేసారి 5 లక్షల పన్ను మినహాయింపు చేస్తూ 7 లక్షల నుండి 12 లక్షలకు పెంచడమనేది సాహసోపేతమైన నిర్ణయంగా చెప్పారు.


### ఏపీ అభివృద్ధికి ఊతమిచ్చేలా..:

ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో రాష్ట్రంలో రూ.3 లక్షల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించిన ఎన్డీయే కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్ లో ప్రకటించిన 2025-2026 వార్షిక బడ్జెట్ లో మరిన్ని కేటాయింపులు చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామమని గుర్తు చేశారు. 5 కోట్ల ప్రజల ఆశలకు ప్రతిరూపంగా

మిగతా 3లో

# కందులు కొంటాం

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన


సూర్య
31 Jan 2025 - Page 1

కందులు కొనుగోలు చేయండి మహా ప్రభో!

మాచవరం మేజర్ న్యూస్
మాచవరం మండలంలో రైతు సేవ కేంద్రాల ద్వారా కంది పంట చేసిన రైతులకు ప్రభుత్వం ద్వారా కందులు కొనుగోలు చేసి ప్రభుత్వ కంది పంట మద్దతు ధరను రైతులు అందించే విధంగా చూడాలని రైతులు తెలియజేస్తున్నారు. కంది పంట మిషన్ ద్వారా కంది పంట కోయటం ప్రారంభించడం జరిగింది. వ్యవసాయ శాఖ ద్వారా కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని రైతులు వాపోతున్నారు. వ్యాపా ^స్తులు తక్కువ ధరకే కందులు కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం మద్దతు ధర రైతులు అందే విధము చూడాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకొనుచున్నారు. రైతు సేవా కేంద్రాల కి వెళ్ళిన ప్రభుత్వం నుంచి సమాచారం అందలేదని, వ్యవసాయక సిబ్బంది చెప్తున్నారని రైతులు వాపోతున్నారు.

మాచవరం, మేజర్ న్యూస్

నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కంది పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి ప్రభో ! కథనానికి మండల వ్యవసాయ అధికారిని కే రామమ్మ శనివారం స్పందించారు. కంది పంట రైతులు రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు. మాచవరం మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో కంది ఈబి - పంట నమోదు చేసుకున్న రైతులు, కంది పంటను ప్రభుత్వం మద్దతు ధరకు అమ్ముకోవాలనుకొనే వారు రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించి, ఆధార్ కార్డుతో రిజిష్టర్ చేసుకొని , తేమ శాతం 12% వచ్చే వరకు ఆరబెట్టి కందులను ఏపీ మార్క్ ఫెడ్ వారు క్వింటాల్ రూ.7550 మద్దతు ధరకు కొనుగోలు చేయటం జరుగుతుందని మాచవరం మండలం, వ్యవసాయ అధికారిని, కే.రామమ్మ తెలియజేశారు.

## సోమవారం జరిగే స్టాండింగ్ కమిటీ

# ఎన్నికలకు సర్వం సిద్ధం

## ఎన్నికల అధికారి,జియంసి అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు

గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్: ఈ నెల 3వ తేది సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు నిర్వహించనున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు, ప్రిసైడింగ్ అధికారి డి.సి శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఎన్నికల

మిగతా 3లో



# పింఛన్ దారుల ఇంట ఆనందాల పొద్దు పొడుపు

## తొలి రోజే 95 శాతానికిపైగా పింఛన్ల పంపిణీ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

తొలి పొద్దు వేకువ వేళ అవ్వతాతల మోముల్లో ఆనందాల కిరణం పింఛన్ రూపంలో వెల్లివిరిసిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అత్యధికంగా పింఛన్లు పంపిణీ చేయడంపై శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలి రోజే 95 శాతానికిపైగా పింఛన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఉదయం ఆరు గంటలకే అవ్వతాతలు, వితంతువులు, వికలాంగుల గుమ్మం తలుపుతట్టి వారి సంతోషాలను చూస్తున్నామని తెలిపారు. పింఛన్ అందుకున్న వృద్ధులు మా పెద్ద కొడుకు చంద్రబాబు చల్లగుండాలయ్యా అంటూ దీవిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో వలంటీర్ల ద్వారా



వారంపాటు పింఛన్లు అందిస్తూ లబ్ధిదారుల సహనాన్ని పరీక్షించారని, ఎన్నికల సమయంలో పింఛన్ దారులపై కక్షగట్టి మరీ వారిని బ్యాంకుల చుట్టూ తిప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో వృద్ధుల ప్రాణాలను సైతం పొట్టన పెట్టుకున్నారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 4 వేలకు

మిగతా 3లో

# ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్

- 1150 గ్రాముల గంజాయి స్వాధీనం
- వివరాలను వెల్లడించిన అడిషనల్ ఎస్పీ రవికుమార్



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
గత కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ రవికుమార్ తెలిపారు. శనివారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. మన్యం జిల్లా పాడేరు కు చెందిన విజయకుమార్ వద్ద నుంచి తాడేపల్లి కి చెందిన గాజుల హరీష్ కుమార్ గత కొంతకాలంగా గంజాయి కొనుగోలు చేస్తున్నాడు. తాను కొనుగోలు చేసిన గంజాయిని హరీష్ కుమార్ తాడేపల్లి కి చెందిన నాగమణి, రోజా అనే ఇద్దరు మహిళల చేత పొట్లాలు కట్టించి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాడేపల్లి రైల్వేస్టేషన్ వద్ద ముగ్గురు నిందితులను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి 1150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ రవికుమార్ తెలిపారు. విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజ్ పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సీపీ ఫీజు పోరు పోస్టర్ల ఆవిష్కరణ




**మంగళగిరి, మేజర్ న్యూస్:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల ఐదవ తేదీన జరగబోయే వైయస్సార్సీపి ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పిలుపునిచ్చారు. నగరంలోని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శనివారం ఫీజు పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త వేమారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఇస్తానన్న వాగ్దానాలు నెరవేర్చకుండా ఎగనామం పెట్టాలనే ఆలోచనలో ఉన్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ఈ నెల ఐదవ తేదీన గుంటూరులో వైఎస్ఆర్సిపి ఫీజు పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు ,కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, విద్యార్థులు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ఈదులముడి డేవిడ్ రాజు, పచ్చల రత్నకుమారి, మల్లవరపు సుధారాణి, నాలి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈగల్ ఆర్గనైజేషన్ ఎస్పీగా కె నగేష్ బాబు బాధ్యతల స్వీకరణ

**మంగళగిరి, మేజర్ న్యూస్:**




గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన ఈగల్ ఆర్గనైజేషన్ ఎస్పీగా కె నగేష్ బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆరవ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ గా విధులు నిర్వహిస్తున్న నగేష్ బాబు ఇకపై ఈగల్ ఆర్గనైజేషన్ ఎస్పీగా అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈగల్ ఆర్గనైజేషన్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నగేష్ బాబు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఆర్గనైజేషన్ ఐజీ ఆకె రవికృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# విద్యార్థుల కోసం ఉద్యమ బాట

## ఫిబ్రవరి 5న ఫీజు పోరు బాట

**పెదకాకాని, మేజర్ న్యూస్**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా.. కూటమి ప్రభుత్వం విద్యార్థులను చదువులకి దూరం చేస్తుందని పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ధ్వజమెత్తారు. దీనికి నిరసనగా విద్యార్థుల కోసం ఉద్యమబాట పడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి పోరు పాట పడుతున్నట్లు ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఫీజు పోరుకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను పెదకాకాని సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి,జడ్పిటిసి గోళ్ళ జ్యోతి, ఎంపీపీ తుళ్ళిమిల్లి శ్రీనివాసరావులతో కలిసి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ శనివారం పెదకాకాని లూదరిగిరి కాలనీ అంబేద్కర్ ఓపెన్ థియేటర్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం చేయడం వల్ల వారు చదువులు ఆపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని పర్యవసానం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. పిల్లల ఫీజులకు అవసరమైనంత డబ్బులు లేక తల్లిదండ్రులు అప్పులు చేయడం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఇది మంచి పరిణామం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 2018-19లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బకాయి పెట్టి పోయిన 1800 కోట్ల రూపాయలను వైసీపీ ప్రభుత్వమే చెల్లించిన వాస్తవాన్ని ఈ సందర్భంగా అంబటి గుర్తు చేశారు. అదే విధంగా 2023-24లో



ఎన్నికల కోడ్ కారణంగా ఏర్పడిన బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వం పక్కకు తప్పుకోవడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు. ఆ బకాయిలతో కలిపి, ఇప్పటి వరకు 3900 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని ఆయన వివరించారు. లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంలో ఇంకా జాప్యం చేయకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే విషయమై ఫిబ్రవరి 5వ,తేదీన జరుగనున్న ఫీజు పోరును విద్యార్థులు, వారి తల్లిదండ్రులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు పిట్టు శివకృష్ణారెడ్డి, నాగరాజు, మాజీ సర్పంచ్ కొండమడుగు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు సహనాజ్, దంతాల శివపార్వతి, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గోళ్ళ జోసెఫ్, శ్యామ్ ముఖర్జీ, రాంప్రసాద్, తాడిపోయిన వేణుగోపాల్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు దయానంద్, మురళీకృష్ణ, శంకర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భావనాబుషి స్వామి కళ్యాణ మహోత్సవానికి లోకేష్ కు ఆహ్వానం



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
పాత మంగళగిరి పద్మశాలీయ కళ్యాణ మండపంలో వేంచేసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనాబుషి స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని శ్రీ పద్మశాలీయ బహుత్తమ సేవా సంఘం నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ను కలసి కోరారు. ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసంలో సంఘం నాయకులు శనివారం కలసి రెండో తేదీ రాత్రి జరిగే శ్రీ భద్రావతి సమేత భావన బుషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ లోకేష్ కు ఆహ్వాన శుభ పత్రిక, క్యాలెండర్ ను అందజేశారు. సంఘం కార్యదర్శి మునగాల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి వూట్ల వెంకట సాంబశివరావు, కమిటీ ప్రతినిధులు ఉద్దంటి గాంధీ, వూట్ల శ్రీమన్నారాయణ, నరసింహారావు, చంటి, భార్గవ్, కళ్యాణ్ కుమార్ మంత్రి లోకేష్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా మనో వికాసం

### - శాసనమండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ

**గుంటూరు మేజర్ న్యూస్ :**



నవ్యాంధ్రప్రదేశ్ లక్ష సాధనలో విద్యా ప్రమాణాలు అత్యంత ప్రధా నమని విద్యార్థి దశలో విద్యార్థులు తమ మేధస్సుకు వదిలిపెట్టేం దుకు, భావి శాస్త్రవేత్తలుగా రాణిం చేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని శాసన మండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. స్థానిక పాత గుంటూరు కన్నా స్కూల్ విద్యార్థుల "ఆల్రౌండ్ టాలెంట్ ఎగ్జిబిషన్ -2025"ను ఎమ్మెల్సీ అనురాధ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్సీ అనురాధ మాట్లాడుతూ ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని కాలదన్ని గత నాలుగున్నర దశాబ్దాలుగా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల స్థాపించి వేలాది మందిని భారత పౌరులుగా తీర్చి దిద్దుతున్న కన్నా మాస్టర్ సేవలు వర్తమాన, భావితరాలకు ఆదర్శప్రాయం అన్నారు. కన్నా విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ అధునాతన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి దోహదం చేస్తున్న ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, బయాలజీ, బాటని, తెలుగు నమూనాలు 300 కు పైగా విద్యార్థులే స్వయంగా తయారు చేసుకొని ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. వైజ్ఞానిక ప్రదర్శనలతోపాటు మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా స్కిట్స్, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మాట్లాడే రోబోట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రతన్ టాటా బయోగ్రఫీ, ఉపగ్రహ వీక్షణాలు, అయోధ్య రామ మందిరం, అలల నుండి గాలి, మంచినీరు, కరెంటు తయారీ, మనిషి శరీర నిర్మాణం, తదితర అంశాలలో ఆశ్చర్యం, ఆనందం, అద్భుతం, విజ్ఞానం, వినోదం అన్ని ఒకే చోట ఆస్వాదించేలా విద్యార్థుల ప్రదర్శనలు ఉన్నాయన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులకు శని ఆదివారాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచితంగా ప్రదర్శన వీక్షించే అవకాశం కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర రావు, అడ్మినిస్ట్రేటర్ కే శ్రీదేవి, ఇన్చార్జి హెచ్ఎం రత్నకుమారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జరిగే స్టాండింగ్ కమిటీ

# ఎన్నికలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

(నిర్వహణకు పోలింగ్ కేంద్రం నందు ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్స్ లు, పోలింగ్ కంపార్ట్ మెంట్, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, జియంసి అదనపు కమీషనర్ మాట్లాడుతూ, సోమవారం నిర్వహించే స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశామన్నారు. పోలింగ్ సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యి మధ్యాన్నం 3 గంటలకు ముగుస్తుందన్నారు. ఎన్నికలలో ఓటు వేయు అభ్యర్ధులు (కార్పొరేటర్లు) మాత్రమె నగర పాలక సంస్థ కార్యాలయం, ఎన్నికల కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, ఓటు వేయు ప్రతి ఒక్కరూ నగర పాలక సంస్థ జారీచేసిన గుర్తింపు కార్డు తో పోలింగ్ కు హాజరవ్వాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే సిబ్బంది నియామకం మరియు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు.

పోలింగ్ రోజు ఉదయం 8 గంటలకల్లా ఎన్నికల విధులకు హాజరుకావాలన్నారు. ఎన్నికల నిర్వహణకు మూడం చెల భద్రత మరియు పోలీస్ బందో బస్తుతో పోలింగ్ జరుగుతుందని, ఇప్పటికే లాలాపేట పోలీస్ అధికారులు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారన్నారు. పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నాం 3 గంటల వరకు జరుగుతుందని, అనంతరం ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సేక్రటరి పి. శ్రీనివాసరావు, ఓటర్ల గుర్తింపు అధికారి, నగర పాలక సంస్థ మేనేజర్ షేక్ బాలాజీ బాషా, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మనాభరావు.

# కేంద్ర బడ్జెట్లో డబల్ ఇంజన్ సర్కార్ వైఫల్యం

- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**గుంటూరు మేజర్ న్యూస్ :**

2025 కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు రిక్త హస్తాలు చూపాయని డబల్ ఇంజన్ సర్కార్ వైఫల్యం చెందిందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్టంలో రావలసిన ప్రయోజనా లేవి ప్రకటించలేదని ,నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యతను ఇవ్వలేదని, జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి కేంద్రం పూర్తిగా నిధులను అందిస్తానని పేర్కొన్న పోలవరం ఎత్తును 45.72నుండి 45. 15 కు తగ్గించి బహుళార్థ ప్రాజెక్టును బ్యారేజ్ గా మార్చినారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గురజాడను గుర్తు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మరిచి పోయిందన్నారు. బీహార్, ఢిల్లీ ఎన్నికల ప్రచార అస్త్రంగా కేంద్ర బడ్జెట్ ను రూపొందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రభుత్వ రంగంలో ఒక్క భారీ ప్రాజెక్టును ప్రకటించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ముగ్గురు కేంద్రమంత్రులు 25 పార్లమెంట్ సభ్యులు ,45 సంవత్సరాల అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురాకపోవడం విచారకరమన్నారు. రాజకీయ అవినీతితో కేంద్రంతో పోరాడే శక్తిని కోల్పోతున్నామన్నారు. కార్పొరేట్ శక్తులు బలోపేతం కావటానికి, ఆర్థిక అసమానతలు మరింత పెరగడానికి కేంద్ర బడ్జెట్ తోడ్పడుతుందని ,కేంద్ర ప్రభుత్వం రాజకీయ అవసరాలను తీర్చుకోవడానికి కేంద్ర బడ్జెట్ ను వినియోగిస్తుందని విమర్శించారు. పరోక్ష పన్నులను పెంచుతూ, ప్రత్యక్ష పన్నులను తగ్గిస్తూ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడానికి దోహదపడుతుందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి ఎలాంటి గ్రాంట్ ప్రకటించలేదని, ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన ప్రాంతాలకీ నిధులు కేటాయించ లేదన్నారు. వేతన జీవులకు 12 లక్షల వరకు ఆదాయ పన్ను పూర్తిగా మినహాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# పిట్స్ కళాశాలలో ప్రాడక్ట్ డెవలప్మెంట్ సెమినార్







**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండలం పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం హ్యాక్ ద ఫ్యూచర్ ఎంట్ర ప్రె న్యూర్ షిప్ అండ్ ప్రొడక్ట్ డెవలప్మెంట్ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో విశాఖపట్నం కు చెందిన టిలీసో లాబ్స్ సీఈఓ అండ్ ఫౌండర్ హేమ కిరణ్ పాల్గొని మాట్లాడుతూ స్టార్ట్ అప్ ఎకో సిస్టం ప్రొడక్ట్ డెవలప్మెంట్ వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి కావలసిన సృజనాత్మకత ఆలోచన గురించి విలువైన విషయాలను వివరించారు .కళాశాల సెక్రటరీ చందు విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ఆలోచన శక్తిని పెంచుకునేందుకు ఎంట్రప్రే న్యూ ర్ షిప్ మైండ్ సెట్ ను స్వీకరించాలంటూ విద్యార్థులకు ప్రేరణ ఇచ్చారు. సెమినార్లో ప్రిన్సిపాల్ డాక్టర్ తాడివాక రాఘవేంద్ర విష్ణు పాల్గొని మాట్లాడుతూ ఎంట్రప్రే న్యూర్స్. గా విద్యార్థులను తయారు చేయడానికి మరియు స్టార్ట్ అప్ ప్రపంచంలో .సవాళ్లను . స్వీకరించడానికి అవసరమైన సూచనలను ఇస్తుందని వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుజాత ,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సరోజిని, రామకృష్ణ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సమగ్రాభివృద్ధికి

## సహకారం అందించేలా కేంద్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణం జరుగుతున్న ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15,000 కోట్లను కేటాయిస్తూ, భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తాం అని చెప్పడం రాజధాని నిర్మాణం సజావుగా, వేగవంతంగా సాగేందుకు ఉపయోగపడనుందని పవన్ కళ్యాణ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు వ్యయ సవరణకు ఆమోదం తెలుపడమే కాకుండా రూ.5,936 కోట్లను కేటాయించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని 41.15 మీటర్లు ఇచ్చేందుకు అనుమతి ఇవ్వడం, బ్యాలెన్స్ గ్రాంట్ రూ. 12,157 కోట్లుగా ప్రకటించడం, పోలవరం అథారిటీకి అదనంగా మరో రూ.54 కోట్లు కేటాయించి, పోలవరం నిర్మాణం వేగవంతం అయ్యేందుకు సహకరించారని చెప్పారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని 2028 వరకు పొడిగించడం ద్వారా ప్రతీ ఇంటికి మంచినీటి కనెక్షన్ అందించాలనే ఆశయాన్ని సాధించేందుకు తోడ్పడనుందన్నారు. కేంద్ర బడ్జెట్ లో రక్షణ శాఖ తరవాత అత్యధికంగా 2.66 లక్షల కోట్ల నిధులను గ్రామీణాభివృద్ధికి కేటాయించడం ద్వారా, రాష్ట్రంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు సాధించే ఆస్కారం లభించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 3295 కోట్లను కేటాయించడం ద్వారా స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి రుజువైందని గుర్తుచేశారు. అలాగే విశాఖ పోర్ట్ అభివృద్ధికి రూ. 730 కోట్లు కేటాయింపు ద్వారా పోర్ట్ సామర్థ్యం పెంపు, వాణిజ్యాభివృద్ధికి దోహదపడనున్నాయని తెలిపారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా కృషి చేయనుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# పింఛన్ దారుల ఇంట ఆనందాల పొద్దు పొడుపు

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్ పెంచి, కేవలం ఒక్క రోజులోనే 95 శాతానికిపైగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. పింఛన్ పంపిణీలో నిబద్ధతగా వ్యవహరిస్తూ లబ్ధిదారులకు సమయానికి పింఛన్ అందిస్తోన్న సచివాలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే వచ్చే నెలకు అవకాశం లేదని, సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండు నెలలకు ఒకేసారి ఇస్తోందని చెప్పారు.

# ఇద్దరు బైక్ దొంగలు అరెస్టు

- 16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- చోరీ చేసిన వాహనాలను నూజండ్ల మండలం రవ్వారంలో దాస్తున్న దొంగలు
- ఐనఓలు ఎస్ఐ కృష్ణారావు, సిబ్బంది ని అభినందించిన సిఐ ప్రభాకర్



నూజెండ్ల మేజర్ న్యూస్:–

ఐనఓలు ఎస్ఐ కృష్ణారావు ఇద్దరు దొంగలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఐనఓలు పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, డీఎస్పీ నాగేశ్వరరావు అదేశాలతో జిల్లా లో పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి 16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారు దొంగిలించిన ద్విచక్ర వాహనాలను నూజండ్ల మండలం రవ్వారంలో దాచి ఉంచి అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహన చోరీ దొంగల్లో ఒకరు రవ్వారం గ్రామం, మరొక యువకుడు రొంపిచర్ల మండలం విప్పర్లరెడ్డి పాలెం కు చెందిన వారిగా తెలిపారు.గత కొద్ది రోజుల్లోనే మండలంలో పలువురు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు 26 ద్విచక్ర వాహనాలు, 70 ట్రాన్స్ ఫార్మర్స్ లోని కాపర్ వైర్ ను స్వాధీనం చేసుకుని విధి నిర్వహణలో విశేష కృషి చేసిన ఐనఓలు ఎస్ఐ కృష్ణారావు, సిబ్బందిని, సిఐ అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డు కు సిఫార్సు చేస్తామని తెలిపారు.

## వైకుంఠపుర దేవస్థానంలో హరినామ సంకీర్తన



**తెనాలి, మేజర్ న్యూస్**

శ్రీలక్ష్మీపద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వైకుంఠపురంలో శ్రీహరినామ సంకీర్తన బృందం తెనాలి వారిచే శనివారం భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీహరినామ సంకీర్తన బృందం వారు ఆలయఅసిస్టెంట్ కమిషనర్ విస్ సఅనుపమ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరినామ సంకీర్తన బృందం గురువు పెరవలి వంశీకృష్ణ, అందె బాలచంద్రమౌళి, అందె రాజేశ్వరి, అందె తన్మయ, దంటు శర్వాణి, నందికంటి జయలక్ష్మి, నందికంటి రామాంజనేయులు, భాగ్యలక్ష్మి, కొత్తమాసు పుష్పలత, కొప్పరపు అనితమాధవి, నందికంటి పూజిత, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల మండలంలో 94% పెన్షన్లు పంపిణీ

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్**



దుగ్గిరాల మండల పరిధిలో 9,162 మంది పెన్షన్ దారులకు గాను 8,660 మంది పెన్షన్ దారులకు పింఛను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు తెలిపారు. దుగ్గిరాల ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ కె.వివేకానందతో పాటు పలువురు పాల్గొని. పింఛన్లనుపంపిణీ చేశారు. మండలంలో 9,162 మందికి 8660 మంది పెన్షన్ దారులకు మూడు కోట్ల 64 లక్షల 31 వేల రూపాయలు ను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు తెలిపారు..

## నకరికల్లు మండలములో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**నకరికల్లు మేజర్ న్యూస్**



నకరికల్లు మండలం లో 94 శాతం పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఎంపీడీవో ఈ ఓ ఆర్ డి కె.వి. శివప్రసాద్ తెలిపారు ప్రతిచోట వీరు పాల్గొన్నారు.. మండలంలో 9440 పింఛన్లు 144 మంది సిబ్బంది పంపిణీ లో పాల్గొన్నారని కాశయ్య తెలిపారు. మండలము లో రు.4,13,34,000/- లు నగదును పింఛను దారులకు అందచేయటం లక్ష్యంగా వుందన్నారు.. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలోఈ ఓ ఆర్ డి శివప్రసాద్ మరియు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారిని అవమానించడం మంత్రి కొల్లు రవీంద్రకు తగదు

**ఎస్పి రవీంద్రనాథ్ బాబు పై మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు బాధాకరం.**

**రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి తుళ్లూరు సూరిబాబు**



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

ఒక ప్రభుత్వ అధికారిపై శాసనసభ్యులు మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు చేయడం విమర్శలు చేసి అవమానించడం మంచి పద్ధతి కాదని దీనిని నాయి బ్రాహ్మణ సమాజం తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి తుళ్లూరు సూరిబాబు తెలియజేశారు.ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి ప్రమాణస్వీకారం సందర్భంగా నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వివిధ హోదాలలో పనిచేస్తున్న రాజకీయ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న అందరిని ఆహ్వానించి ప్రమాణస్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలోనే శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర రిటైర్డ్ ఇన్స్పెక్టర్ జెనరల్ అఫ్ పోలీస్ రవీంద్రనాథ్ బాబు పై విమర్శలు చేస్తూ అవమానకరంగా మాట్లాడటం చాలా బాధాకరమని నాయి బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చి వారందరిలో ఐక్యతను నింపేందుకే ఈ ప్రమాణస్వీకారంలో ప్రాంతాలు పార్టీలకతీతంగా అందరిని ఆహ్వానించడం జరిగిందని జరిగిందని దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేకంగా పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడటం నాయి బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానించినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వ అధికారిగా తన పదవీకాలంలో తాను అప్పటి రాజకీయ సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఇన్స్పెక్టర్ జెనరల్ అఫ్ పోలీస్ రవీంద్రనాథ్ బాబు విధులు నిర్వర్తించారే తప్ప మంత్రి కొల్లు రవీంద్ర పై వ్యక్తిగతంగా కక్ష సాధింపు ధోరణిలో ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ప్రవర్తించలేదని దానిని మంత్రి అర్థం చేసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. పార్టీలు ప్రాంతాలు వేరైనా సామాజిక వర్గ అభివృద్ధికి నాయి బ్రాహ్మణులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తారని విషయాన్ని మంత్రి గ్రహించాలని హితవు పలికారు. అశాశ్వతమైన ఐదు సంవత్సరాల రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనునిత్యం ప్రజల కోసం ప్రజలకు జవాబుదారీతనంగా కష్టపడి ఉద్యోగం సాధించి ప్రజలకు సేవ చేసిన నిజాయితీ గల రిటైర్డ్ ప్రభుత్వ అధికారి రవీంద్రనాథ్ బాబు పై అర్థరహితంగా మాట్లాడటం అజ్ఞానం అవుతుందని ఇప్పటికైనా మంత్రి కొల్లు రవీంద్ర నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ అధికారిపై విమర్శలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.

## భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిర వార్షికోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

**ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం**

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్ పరిధి పెదవడ్లపూడిలో వేంచేసి ఉన్న భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం 19వ వార్షికోత్సవ మహోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం తెలిపారు. శనివారం ఆయన బాబా మందిరంలో జరుగుతున్న వార్షికోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పాతూరి నాగభూషణం విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల మూడవ తేదీన భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సినీ సంగీత గాయని గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ షో కళాకారులచే హాస్య వల్లరి, డూప్ స్టార్స్, మ్యాజిక్ షో వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా 70 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు విచ్చేసి బాబా వారిని దర్శించుకోనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి సేవలో పాల్గొని కృపకు పాత్రులు కావాలని కోరారు.



# నేడే నిత్య సహాయమాత మహోత్సవం

**విద్యుత్ కాంతులతో శోభాయమానంగా ఆలయ అలంకరణ**

**9రోజులుగా జరుగుతున్న నవదిన ప్రార్థనలు**

**తిరునాళ్ళకు సర్వం సిద్ధం**

**నిత్య సహయమాత విచారణా ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**

**తెనాలి, మేజర్ న్యూస్**

గుంటూరు జిల్లా తెనాలి లో ఎంతో ప్రసిద్ధి గాంచిన మేరీ మాత ఆర్ సి ఎం చర్చి నిత్య సహాయ మాత మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. విచారణకర్త శ్లీవయ్య ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి. గుంటూరు తెనాలి ప్రదానరహదారిలో గలపురాతన చర్చి గా పేరుగాంచిన ఈ ఆలయంలో మేరీ మాత నిత్య సహాయ మాత పేరుతో దివ్యబలి పూజలు అందుకుంటుంది. ఆలయ నిర్మాణం నుంచి ఇప్పటివరకు ప్రతి ఏడాది ఫిబ్రవరి ప్రతి ఆదివారం జరిగే ప్రార్థనలతో పాటు ప్రతీ ఏడాది ఫిబ్రవరి నెల రెండో తేదీన ఈ ఆలయంలో నిత్య సహాయ మాత మహోత్సవము, తిరునాళ్లు ఘనంగా నిర్వహిస్తారు. తెనాలి పట్టణంతోపాటు గుంటూరు పరిసర ప్రాంతాలలోని ఆయా గ్రామాలనుండి వేల సంఖ్యలో భక్తులు ఈ తిరుణాలలోపాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. మహోత్సవంలలో భాగంగా ఆలయాన్ని విద్యుత్ కాంతలతో శోభాయానమానంగా అలంకరించారు. దాంతోపాటు రోమన్ క్యాథలిక్ చెందిన వివిధ ప్రాంతాల విచారణ గురువులు , మత కన్యలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. మహోత్సవాల్లో భాగంగా జనవరి నెల చివరివారం నుండి తొమ్మిది రోజులు పాటు నవదిన ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా ప్రతిరోజు ఆయా ప్రాంతాల



గురువులు పాల్గొని ప్రత్యేక పాటలు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు .ఈ నవదిన ప్రార్థనలకు ప్రతిరోజు పరిసర ప్రాంత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేస్తారు . నవదిన ప్రార్థన ముగింపు రోజున ఫిబ్రవరి రెండో తేదీన పెద్ద ఎత్తున నిత్య సహాయ మాత మహోత్సవాన్ని నిర్వహిస్తారు . మహోత్సవా ల్లో పాల్గొనే భక్తుల కోసం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. మేరీ మాత మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయములో మేరీ మాత విగ్రహాలను సుందరంగా అలంకరించి, ప్రత్యేక దివ్య బలి పూజతో పాటు భక్తి గీతాలు ఆలపిస్తారు. రోమన్ క్యాలిక్ కి చెందిన మతకన్యలు, జేయంజే విద్యా సంస్థలకు చెందిన ఉపాద్యాయులు, విద్యార్థులు కూడా పాల్గొంటారు. మహోత్సవ సందర్భంగా ప్రార్థనలతో పాటు క్రైస్తవ మతానికి చెందిన ఆధ్యాత్మిక నాటకములు కూడా ప్రదర్శిస్తారు. ఆయా గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలోభక్తులు పాల్గొనడం తో ఆలయ ప్రాంతంతో పాటు ప్రధాన రహదారి సైతం కిక్కిరిసి పోతుంది. ప్రత్యేక ప్రార్థనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి భక్తులుతమ భక్తిని చాటుకుంటారు.పండుగను పురస్కరించుకొని పగటి కాలంలో మేరీమాత విగ్రహాన్ని అలంకరించి పట్టణంలో తేరు పై వాడవాడలా ఊరేగించటం ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తుంది. ఈతిరునాళ్లలో పాల్గొని భక్తు మొక్కులుమొక్కితే కోరికలు తీరతాయని భక్తుల నమ్మకం. కుటుంబాలతో సహా వేల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఆలయప్రాంగణం ముందు. బొమ్మల,తినుబండారాల దుకాణలతో ఆ ప్రాంత మంతా తిరునాళ్ళ వాతావరణం నెలకొంటుంది. తిరునాళ్ళ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు వారు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. శనివారం నుండే తిరున్నాలకు భక్తులు పోటెత్తుతున్నారు.




# విద్యార్థులందరూ విభిన్నంగా ఆలోచించాలి

- మంచి స్థాయికి ఎదగాలి : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన బాల మహోత్సవ్- 2కె25
- క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థి లోకం
- విజేతలకు బహుమతులు అందజేత
- గుంటూరులోని టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విద్యార్థులందరూ బాల్యం నుంచే విభిన్నంగా ఆలోచించే అలవాటును పెంచుకోవాలని గుంటూరులోని టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి విజ్ఞాన్ బాల మహోత్సవ్ శనివారం అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరులోని టొబాకో బోర్డు చైర్మన్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, ఐఏఎస్ మాట్లాడుతూ ప్రస్తుతమున్న కాంపిటీటివ్ ప్రపంచంలో విద్యార్థులు విభిన్న ఆలోచనలు, క్రియేటివిటీతో ముందుకు దూసుకుపోవాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా మూడు వ్యాపకాలను ( ఇండోర్ గేమ్, అవుట్‌డోర్ గేమ్, హాబీ) పెంపొందించుకోవాలన్నారు. ఈ మూడు వ్యాపకాలను మీరు బాగా పెంపొందించుకున్నట్లైతే మీరు అనుకుంటున్న లక్ష్యాన్నే అవే దరిచేరుస్తాయన్నారు. జీవితంలో ఎప్పుడు కూడా సెల్ఫ్ రెస్పెక్ట్, ఇంటిగ్రిటీ విషయంలో కాంప్రమైజ్ అవ్వద్దన్నారు. మనం చేసే పనులు మన తల్లిదండ్రులు గర్వపడేలా ఉండాలన్నారు. దేశం మీలాంటి యువత కోసమే ఎదురు చూస్తోందని పేర్కొన్నారు. మీ కథలో మీరే హీరోగా ఉండాలని, జీవితంలో మీరు ఏమి సాధించాలనుకుంటున్నారో అదే సాధించేవరకు అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు.విద్యార్థులందరూ ఎప్పుడు నవ్వుతూ సంతోషంగా ఉండాలన్నారు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఆలోచిస్తూ... వీలైనంత వరకు పక్క వాళ్లతో సంతోషంగా గడపడానికి ప్రయత్నించాలన్నారు. నేనైతే ఇప్పటి వరకు నాకు నచ్చిన పనిని మాత్రమే చేస్తున్నానని తెలియజేసారు. మీకు ఏ రంగంలో ఇష్టం ఉంటే ఆ రంగంలోకి వెళ్లిపోండని విద్యార్థులకు సూచించారు.






**మంచి స్థాయికి ఎదగాలి : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

విద్యార్థులందరూ బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆకాంక్షించారు. పది మందితో కలిసి ఆడి పాడాలని, ఇటువంటి ఉత్సవాల్లో పాల్గొనడం వలన ఎవరితో ఎలా మెలగాలో తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఎమోషనల్‌గాను, మెంటల్‌గాను ధృఢంగా ఉండాలన్నారు. ఓటములను తట్టుకునే మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకుని సంపూర్ణమైన వ్యక్తిత్వం సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని, దాని సాధించే తవరకు అవిశ్రాంతంగా కష్టపడాలన్నారు. మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలో మక్కువ చూపించాలని పిలుపు నిచ్చారు. ఆటలలో విద్యార్థులు సమూహంగా ఆడటం వలన నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలియజేశారు.

**విజ్ఞాన్ బాల మహోత్సవ్ 2కె25 విజేతలు**

రాష్ట్రస్థాయి విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 50 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు.

**వందకుపైగా విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు**

బాల మహోత్సవ్‌లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని వివిధ స్కూల్స్ నుంచి విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు. 5వేల మందికి పైగా విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొన్నారు. సర్టిఫికెట్లు, మెమెంటోలతో పాటు విలువైన నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూముల రేట్లు పెంపు అసంభద్ధం

## -20శాతం లోపే అనిచెప్పి 340 శాతం ఎందుకు పెంచారు...?

### -సామాన్య ప్రజలపై పెనుభారం

### – పెరిగిన రేట్లు తగ్గించాలి : దస్తావేజు లేఖర్లు డిమాండ్

**వినుకొండ మేజర్ న్యూస్:**




రాష్ట్ర ప్రభుత్వం భూముల ధరల పెంపు అసంబద్ధం గా ఉందని వినుకొండ దస్తావేజు లేఖర్ల సంఘం నాయకులు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అభిప్రాయ పడ్డారు. రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపులో భాగంగా ఫిబ్రవరి 1 నుండి నూతనంగా అమలులోకి వచ్చిన భూముల ధరలు భారీగా పెంచారాని నాయకులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని మాట్లాడుతూ రేట్లు పెంపు 20 శాతానికి మించదని చెప్పారని, వినుకొండ నియోజకవర్గం లో 340 శాతం పెంచారాని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలకు రేట్లు పెంపు 150 శాతం మేర పెరగటం వలన కాక్షిదారులు, కొనుగోలు దారులపై పెను ప్రభావం చూపుతుందన్నారు.వినుకొండ పట్టణంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోను భారీగా రేట్లు పెంపు జరిగిందనారు క్షేత్ర స్థాయిలో విచారించకుండా, దస్తావేజు లేఖర్లను, ప్రజలను సంప్రదించకుండా ఇష్టాను సారం ధరలు పెంపు వల్ల నష్టం జరుగుతుందని,. వెంటనే పెంచిన రేట్లు తగ్గించాలని, భారీగా పెంచిన చోట్ల పున సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వినుకొండ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కరీముల్లా ఖాన్ ని కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. లిఖిత పూర్వకంగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షులు గుర్నాదం, సెక్రటరీ సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీ హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వలి, కోశాధికారి ఆచారి, మెంబర్ పగడాల బాల, మరియు సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ సందర్భంగా జీఎంసి పిజిఆర్‌ఎస్, డయల్ యువర్ కమిషనర్ రద్దు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికకు సంబంధించి జనవరి 29 వ తేది నుండే ఎన్నికల నియమావళి అమలులోఉన్నందున ఈనెల 3వ తేదిన జీఎంసిలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్) కార్యక్రమాలను రద్దు చేయడం జరిగిందని, కోడ్ ముగిసిన అనంతరం యధావిధిగా జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ రద్దు అంశాన్నిగమనించి సహకరించాలని, తమ స్థానిక సమస్యల ఫిర్యాదులను జీఎంసి కాల్ సెంటర్ 0863-2345103, 104 కి కాల్ చేయవచ్చని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు నమూనా ప్రశ్న పత్రాల పంపిణీ

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని గోళ్ళపాడు గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో లో 38 మంది పదవ తరగతి చదివే విద్యార్థులకు నమూనా ప్రశ్నాపత్రాలను యుటిఏఫ్ ఆధ్వర్యంలో అందించారు. శనివారం పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మండల యూటీఎఫ్ నాయకులు ముప్పా సురేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఈ మోడల్ టెస్ట్ పేపర్స్ అందిస్తున్నమన్నారు. వీటిలోనుండే 75 శాతం ప్రశ్నలు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రావడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు ఆ విషయాన్ని గమనించి ఈ పుస్తకాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఉపాధ్యాయురాలు మల్లెల పద్మశ్రీ, ప్రముఖ సత్తెనపల్లి వైద్యురాలు అరుణ కుమారి కలిసి విద్యార్థులకు ఈ ప్రశ్న పత్రాల పుస్తకాలను విరాళంగా అందించారు .ఈ కార్యక్రమంలో యుటిఏఫ్ నాయకులు సతీష్ ,కేజీబీవీ ప్రత్యేక అధికారి శుప్రు లత, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# జీవన నైపుణ్యాలను నేర్పే విద్యా విధానం నేటి సమాజానికి అవసరం






**గుంటూరు, మేజర్ న్యూస్ :**

జీవన నైపుణ్యాలను నేర్పేలా విద్యా విధానం ఉండాలని, అది విద్యార్థుల భవితకు బాటలు వేస్తుందని డాక్టర్ ఎస్. విద్యాధర అన్నారు. శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ చేతన చౌడవరంలోని వార్షికోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా విచ్చేసిన చిప్స్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. విద్యాధర మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో చదువుకుంటున్న బాల కుటీర్ విద్యార్థులు అదృష్టవంతులని, వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. తదుపరి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు ఎస్.వి.యస్. ప్రసన్నదేవి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదా యాలను తెలుసుకొన, ఉత్తమ పౌరులుగా ఎదగాలని అభిలషించారు. తదనంతరం సీఏవో దుర్గా రఘురామ్ మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, వారితో సమయాన్ని వెచ్చించినప్పుడే, వారి మానసిక, శారీరక వికాసం సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రావెల సాంబశివరావు అధ్యక్షత వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులు కళ్యాణ్ రామ్, విజయ ,చేతన కార్య నిర్వాహకురాలు మరుద్వతి, ప్రిన్సిపల్స్ డాక్టర్ యం.డి. నస్రీన్, మల్లికార్జున రావు, వెంకటేశ్వర్లు, డీన్ లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 8 మంది వార్డ్ సచివాలయ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

### గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



పెన్షన్ల పంపిణీ విధుల్లో నిర్లక్ష్య వైఖరి కనబరిచిన 8 మంది వార్డ్ సచివాలయ కార్యదర్శులకు గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు గారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను శనివారం ఉదయం 6 గంటల నుండే ఫించనుదారులకు పంపిణి కార్యక్రమము ప్రారంభించవలసినదిగా ఫించన్ పంపిణీ అధికారులైన వార్డ్ సచివాలయ కార్యదర్శులకు పలుమార్లు వాట్స్ మేస్సేజ్ ద్వారా, నోడల్ అధికారుల ద్వారా ఆదేశించడమైనది. అయినప్పటికీ డి.స్వాతి (18) రెవెన్యూ సెక్రటరీ, వై.ఫణి కిషోర్ (27) శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, ఎ.శ్రీనివాసరావు (115) అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, కె.మధుకిరణ్ (159) ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వి.సెబాస్టియన్ (184) రెవెన్యూ సెక్రటరీ, కె.స్వాతి (187) ఉమెన్ %డ% వీకర్ సెక్షన్ ప్రొటెక్షన్ సెక్రటరీ, కె.రమణ అప్పల నాయుడు (187) ఏమినిటిస్ సెక్రటరీ, వి.ఉషా రాణి (205) వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఉదయం 9 గంటల వరకు లాగిన్ అవ్వకపోవడం, పించన్ పంపిణీ ప్రారంభించక పోవడంపై షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ కోరామన్నారు.

# అసాంఘీక శక్తుల్ని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు

**సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

**గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం**

**రాష్ డ్రైవింగ్ ని సహించేది లేదు**

**పశ్చిమ డియస్ పీ అరవింద్**



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :**

ప్రజలకి, సమాజానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించే అసాంఘీక శక్తుల్ని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని పశ్చిమ డీ యస్ పీ అరవింద్ అన్నారు. పశ్చిమ డీయస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అరవింద్ ను శనివారం జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఆళ్ళ హరి డీ యస్ పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం, రాష్ డ్రైవింగ్, బైక్ దొంగతనాలు వంటి విషయాలు ఇరువురి మధ్య చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా డీ యస్పి అరవింద్ మాట్లాడుతూ తమ డివిజన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. పెట్రోలింగ్ను పెంచుతామన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలను అమ్మేవారిపై , వినియోగించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలోయువకుల రాష్ డ్రైవింగ్పై కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. విధి నిర్వహణలో పోలీసులకు ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం కావాలని అరవింద్ కోరారు. అనంతరం డీ యస్ పీని ఆళ్ళ హరి, రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్, జనసేన నగర కార్యదర్శి మెహబూబ్ బాషా , కోలా అంజి , బియ్యం శ్రీను, ఆంజనేయులు తదితరులున్నారు.

# ఆటోలకు ట్రాఫిక్ పోలీస్ నంబర్ ఆధార్ నంబర్ వంటిది

**- ఈ నెల 28 లోపు ఈ ట్రాఫిక్ పోలీసు నెంబర్లను ఆటోలపై అంటించాలి - గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :**

ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఆటోలోని ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరడానికి భరోసా కల్పించడానికే ఈ ట్రాఫిక్ పోలీస్ నెంబరు కేటాయిస్తున్నామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. గుంటూరు తూర్పు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించిన ఆటోలకు ట్రాఫిక్ పోలీస్ నంబర్ కేటాయింపు కార్యక్రమంలో గుంటూరు ఎస్పీ పాల్గొని ట్రాఫిక్ పోలీస్ ఆటో నంబర్లను ఆవిష్కరించారు. ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో గుంటూరు పట్టణంలో ఆటోలకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ నంబర్ల కేటాయింపు శనివారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూప్రయాణికులు ఉన్న ఆటోలకి సంబంధించిన పూర్తి వివరాలను అందుబాటులో ఉంచడంమే ప్రధాన ఉద్దేశంగా ఉందన్నారు. ఈ ఫిబ్రవరి 28 లోపు ఈ ట్రాఫిక్ పోలీసు నెంబర్లను తప్పనిసరిగా ప్రతి ఒక్క ఆటోపై కనిపించే విధంగా అంటించవలసి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవరు, ఓనర్లు ఈ ట్రాఫిక్ పోలీస్ నెంబరు తప్పక తీసుకోవాల్సి ఉంటుంది. ట్రాఫిక్ పోలీస్ నెంబర్ తీసుకోవాలంటే ఆటో ఓనర్, డ్రైవర్లు తమ వాహనం పూర్తి వివరాలుతో పాటు తమ ఆధార్ కార్డులను, డ్రైవింగ్ లైసెన్స్ ను, పాస్పోర్ట్ సైజు ఫోటోలను పోలీసు వారికి అందించవలసి ఉంటుంది. ఆ వివరాలను పోలీసు వారు తమ వద్ద ఉన్న ప్రత్యేకమైన వెబ్సైట్లో పొందుపరిచి,ఆ వివరాలతో కూడిన ఒక క్యూఆర్ కోడ్ తో రూపొందించిన ప్రత్యేకమైన ట్రాఫిక్ పోలీస్ నెంబర్ కలిగిన స్టిక్కర్ ను ఆటోల డ్రైవర్లు, ఓనర్లలకు అందించడం జరుగుతుంది. ప్రయాణికులు ఆటోల్లో తమ విలువైన వస్తువులు మర్చిపోయినప్పుడు, ఆటోలను దొంగిలించి ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినప్పుడు ఈ ట్రాఫిక్ పోలీసు నెంబర్ ఆధారంగా వారిని కనిపెట్టడానికి వీలవుతుంది. అనంతరం నవీకరించిన తూర్పు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి, పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు, ట్రాఫిక్ సంబంధించిన ఉపకరణాల అవసరత గురించి ఆరా తీసి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన పలు చర్యల గురించి పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ట్రాఫిక్ డిఎస్పి రమేష్ , ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్, ఎస్ఐలు రవీంద్ర బాబు, శ్రీహరి, సాంబశివరావు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కాపు సంఘీయ పట్టభద్రుల ఆత్మీయ సమావేశం



**తెనాలి, మేజర్ న్యూస్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్కు కాపు సామాజిక వర్గ మేధావులు విద్యావంతులు అండగా నిలిచే ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని స్వచ్ఛంద సేవానాయకులు తన్నీరు శ్రీనివాసబాబు పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో హెూంలో శనివారం నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న, ప్రజా నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు తెలుపుతూ ఎన్జీవో కళ్యాణమండపంలో నిర్వహించే ఆత్మీయ సమావేశంలో కాపు సామాజిక వర్గంలోని మేధావులు విద్యావంతులు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. సమావేశంలో గ్యాలం వేణు, హరిదాసు గౌరీ శంకర్, బోయిన శివ శంకర పద్మారావు, గోపాలం నాగేశ్వరరావు తదితరులు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# అఖిలభారత ప్రజా సాహిత్య సాంస్కృతిక వేదిక






**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఏఐపీఎల్సీఎఫ్ నిర్వహిస్తున్న మూడు రోజుల అఖిలభారత ప్రజా సాహిత్య కళా సాంస్కృతిక సభలో భాగంగా రెండవ రోజు సభకు ఏ ఐ పి ఎల్ సి ఎఫ్ నాయకులు రమణ ప్రసాద్, శ్రీదేవి నిర్వహించారు. ప్రజా కళాకారిణి కృష్ణవేణి పాడిన దాశరధి పాట ఆచల్లని సముద్ర గర్భం పాటతో కార్యక్రమం మొదలయింది. ఈ పాటకు ప్రజా కళాకారుడు పాపారావు వేణు గానం చేశారు. బీహార్ ప్రజా గాయకుడు అబ్దుల్లా అన్సారి గానం చేసిన గజల్ సభని ఆకట్టుకుంది. మహారాష్ట్ర నుండి హాజరైన కామ్రేడ్ విజయ్ పాడిన మరాఠీ పాట అనంతరం, సినీ నటుడు భూపాల్ మాట్లాడుతూ ప్రజలలో మమేకమై వారి నుండి నేర్చుకుంటేనే ప్రజా కళాకారులు రాణించగలుగుతారని, ప్రజల నుండి ప్రజలకు చైతన్యం ప్రవహించడానికి కళాకారుడు వాహికగా ఉండాలని, ప్రజలకు దూరంగా ఉండే కళ సర్కస్లోని పులితో సమానమని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర బాల కణాకారులు ప్రదర్శించిన అల్లూరి సీతారామ రాజు జీవిత చరిత్ర బుర్రకథ ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఈ బుర్రకథను సుంకర సత్యనారాయణ రచించగా ప్రముఖ సినీ కళాకారుడు వల్లం నరసింహరావు ఈ బంధానికి బుర్రకథ నేర్పించారు. అనంతరం ఒరిస్సా ప్రజా కళాకారుడు బసు మా అడవిని- భూమిని- నీళ్ళను వదలమంటూ పాడిన ఒరియా పాట ప్రేక్షకులను ఆలోచింపజేసింది. అనంతరం ఒంగోలు బాల కళాకారులు ప్రదర్శించిన సోషల్ మాఫియా స్కిట్ సోషల్ మీడియా చేస్తున్న విధ్వంసం గురించి ప్రేక్షకులకి స్పష్టమైన అవగాహన అందించింది. తమిళనాడు గాయకులు ఆలపించిన జానపద గేయం అనంతరం అంకురం తదితర సినిమాల దర్శకులు సి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అనేక భారతీయ భాషల్లో ప్రగతిశీల సినిమాలు వస్తున్నాయని, తెలుగులో మాత్రం కమర్షియల్ సినిమాలలోనే కొన్ని మంచి సినిమాలు వస్తున్నాయని, తెలుగులో కూడా ప్రగతిశీల సినిమాలు రావాల్సిన అవసరం ఉందని సోదాహరణంగాతెలియజేశారు. ప్రజా కళాకారిణి సంధ్య పాడిన విశ్వమానవ వీణపైన విష నినాదం ధ్వనిస్తుంటే పాట ఆలోచింపజేసింది అన్నారు .మహారాష్ట్ర కళాకారుడు విజయ్ హిందీ పాట, జోత్స్నా ఆస్తానా పాడిన మరో హిందీ పాట అనంతరం పశ్చిమబెంగాలుకి చెందిన సౌవిక్ సాంస్కృతిక చక్ర వారు ప్రదర్శించిన కేనోనా మానుష్ నాటకం ద్వారా గౌతమ్ ముఖర్జీ బృందం తమ నటనతో సభను రంజింప చేశారు. రాచరిక వ్యవస్థలో విప్లవకారులైన ఇద్దరు ఖైదీల మధ్య ఉండే మానవ సంబంధాలు, వారి పట్ల పాలకుల ఆలోచనా విధానం గురించి ఈ నాటకం ప్రదర్శించబడింది. ఉత్తరాంధ్ర ప్రజా కళాకారులు కామ్రేడ్ వర్మ ప్రజా కళారూపాల అభివృద్ధిలో ప్రజా కళాకారుల అనుభవాలను వివరించారు. జారండ్ ప్రజా కళాకారులు సంజయ్ రాయ్ మైథిలి మానవ సంకల్పం అనే అంశం మీద ప్రదర్శించిన బ్యాలే నృత్య రూపకం తర్వాత శ్రీకాకుళం జిల్లా ప్రజా కళాకారులు ప్రదర్శించిన భగత్ సింగ్ ఏకపాత్రాభినయాన్ని సభికులు ఆసక్తిగా తిలకించారు.

అనంతరం గ్రామీణ సమాజం మీద ఇప్పటికీ కులవ్యవస్థ ఏ విధంగా పట్టును కలిగి ఉందో తెలియజేస్తూ ప్రకాశం జిల్లా కళాకారులు ప్రదర్శించిన బహిష్కరణ నాటకం ప్రభుత్వ పన్నుల విధానం మీద ఉత్తరాంధ్ర కళాకారులు ప్రదర్శించిన స్కిట్ అనంతరం విజయవాడ ప్రజా కళాకారులు ప్రదర్శించిన ఎత్తిన జెండా దించకోయ్ నిశ్చలన దృశ్యరూపకం ను సభ ఆసక్తిగా తిలకించింది. అనేక రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజా కళాకారులు పాడిన పాటలు ఆలోచింప చేసే విధంగా ఉన్నాయి అన్నారు.

## పల్నాడు ప్రాంతంలో నాడు ఫ్యాక్షనిజం నేడు అభివృద్ధి

### 100 సం చరిత్ర గల జీవి జి కే ఆర్ వో స్కూల్

### హాస్టల్ ప్రభుత్వం కృషితో తిరిగి ప్రారంభం

### గత ప్రభుత్వం అరాచకం కూటమి ప్రభుత్వం అభివృద్ధి

**- ఎమ్మెల్యే యరపతినేని**

**మాచవరం మేజర్ న్యూస్**



పల్నాడు ప్రాంతంలో నాడు ఫ్యాక్షనిజం నేడు ఓటమి ప్రభుత్వంతో అభివృద్ధి జరుగుతుందని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.



మండలంలోని పిల్లట్లలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర గల జీ.వి జీ.కే. ఆర్ .ఓ హై స్కూల్ లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ స్కూలు 300 ఎకరాల దాతలు ఇచ్చిన భూమి టెస్ట్ కింద ఉంది. ఈ హాస్టల్ లో చదువుకున్న వారు ఎంతోమంది విదేశాల్లో రాష్ట్రాల్లో అభివృద్ధి చెందారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాపకారంగా ప్రపంచ స్థాయిలో పిల్లలు పోటీపడే విధంగా తయారు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యావస్థను మంత్రి లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. నాటి ప్రభుత్వం రంగులు వేసి నాడు నేడు అనటం కాదు గాని, ప్రభుత్వం విద్యావస్థకి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆంజనేయులు రెడ్డి సమితి ప్రెసిడెంట్గా పని చేశారని ధనుంజయ రెడ్డి నాన్న స్కూలుకి ఎంతో కృషి చేశారన్నారు. 7 ఎకరాల విస్తీర్ణంలో పాఠశాల ఉందన్నారు. పాఠశాల వారు ఐదు క్లాస్ రూములు కాంపౌండ్ వాల్ డ్రింకింగ్ వాటర్ టాయిలెట్స్ అడిగారని, అధికారులతో మాట్లాడి నిధులు కేటాయిస్తామన్నారు. హాస్టల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తిరిగి హాస్టల్ ప్రారంభించడానికి కృషి చేస్తామని ప్రభుత్వం సహాయంతో తిరిగి ప్రారంభిస్తామని ఆయన అన్నారు. మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. బ్రాహ్మణపల్లి కమల సాహెబ్ రంజాన్ కుమార్తె సమీరా ఓణీల ఫంక్షన్కు హాజరై సమీరా ను దీవించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ శ్రీనివాస్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ ఎల్ శివ పార్వతి సాంబశివరావు, టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు , మండల కార్యదర్శి ఖాజావలి,మాజీ ఎంపీపీ కత్తి సరోజిని , మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు, బడుగుల శ్రీను, మాజీ ఎంపీటీసీ బి.సత్యనారాయణ రాజు, ఎల్వీఆర్ బ్రదర్స్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోకనకొండ గ్రానైట్ క్వారీ మూసివేతపై చర్యలు తీసుకోవాలి


వినుకొండ మేజర్ న్యూస్:-



మండలంలోని గోకనకొండ గ్రామ సమీపంలో ఉన్న స్వస్తిక్ ఎక్స్పోర్ట్స్ గ్రానైట్ క్వారీ కారణంగా స్థానిక ప్రజలకు, మూగజీవాలకు తీవ్ర నష్టం కలుగుతున్న నేపథ్యంలో జయపురం గ్రామ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీవాసులు ఈ నెల 22న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో చీఫ్ విప్ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ ఏడి నాగిని శనివారం క్వారీ ప్రాంతాన్ని సందర్శించి విచారణ చేపట్టారు.క్వారీలో అక్రమ బ్లాస్టింగ్ కారణంగా కాలనీలపై రాళ్లు పడి గృహాల గోడలు పగిలిపోతున్నాయి. 200 అడుగులకు పైగా లోతు తీసిన కారణంగా నీరు నిలిచి, తేనె గుంతల్లో మూగజీవాలు పడిపోతున్నాయి. ప్రధాన రహదారి పక్కనే క్వారీ ఉండడం వల్ల ప్రజలు భయాందోళన మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నపిల్లలు క్వారీ ప్రాంతంలో ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. కాలనీకి 50 మీటర్ల దూరంలోనే క్వారీ ఉండటంతో బ్లాస్టింగ్ ధ్వనులు ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ అంశంపై ఏడి నాగిని కాలనీ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా గమనించి, ప్రజలకు కలిగిన నష్టాన్ని, ప్రమాదాలను పై అధికారులకు నివేదించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.స్థానిక ప్రజలు తమ ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ గ్రానైట్ క్వారీని తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థినిని కిడ్నాప్ చేసేందుకు యత్నించిన గుర్తు తెలియని దుండగుడు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ పరిధి యర్రబాలెం పుచ్చలపల్లి సుందరయ్య రోడ్డులో శనివారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి నడుచుకుంటూ వస్తున్న ఎనిమిదవ తరగతి విద్యార్థినిని ఓ గుర్తు తెలియని దుండగుడు కిడ్నాప్ చేసేందుకు యత్నించాడు. దీంతో ఆ విద్యార్థిని చాకచక్యంగా తప్పించుకుని ఇంటికి పరుగులు పెట్టింది. ఈ క్రమంలో దుండగుడు ఆమెను పట్టుకునేందుకు ద్విచక్ర వాహనం పై వేగంగా వెళుతూ పరిగెడుతున్న మరో బాలికను తన చేతితో నెట్టివేశాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు మంగళగిరి రూరల్ పోలీసులను ఆశ్రయించారు.



## ఎన్నికలనిబంధన లను పాటించాలసిందే యం ఆర్ ఓ దుర్గి

**దుర్గి, మేజర్ న్యూస్**



పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో యం యల్ సి ఎన్నికల విషయం అయ్యపార్టీ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికలనిబంధనలను అందరు పాటించాలని తెలిపారు పార్టీలకు సంబందించిన ప్లెక్సీలు, నాయకులవిగ్రహాల మరియు ఫోటోలు గాని ఎక్కడఉండకూడదు అని చెప్పారు. ఈ నిబంధనలకు అనుగుణంగా అందరు సహకరించగలరు అని తెలిపారు.

## కొత్త గణేష్ పాడులో టిడిపి కార్యకర్తల పరామర్శ

**ఎమ్మెల్యే యరపతినేని**

**మాచవరం మేజర్ న్యూస్**

మాచవరం మండలంలోని కొత్త గణేశుని పాడు గ్రామంలో గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం అనారోగ్యంతో ఉన్న టిడిపి కార్యకర్తలు పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి పొందుతున్న చల్లగుండ్ల పూర్ణయ్యను , పక్షవాతంతో బాధపడుతున్న చల్లగుండ్ల లక్ష్మీనారాయణ ను, కిడ్నీ సమస్యతో తెలుగు రైతు విభాగం అధ్యక్షుడు స్వర్ణ కృష్ణ కుమారుడు స్వర్ణ హరిగోపిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, ఇన్చార్జి సర్పంచ్ పల్లా నరేంద్ర, సర్పంచ్ 1 పొందూరి నరసింహారావు, వైస్ ఎంపీపీ సిహెచ్ స్వామి, చల్లగుండ్ల బిక్షమయ్య, చల్లగుండ్ల లక్ష్మయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### నేడు తులసి గ్రూప్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు
# ఉపకార వేతనాలు పంపిణీ

**గుంటూరు, మేజర్ న్యూస్**



కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ – గుంటూరు" "కోపా – వినన్నపేట "వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభ పురస్కారాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం నిర్వాహకులు వివరాలు వెల్లడించారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 268 మంది పేద విద్యార్థులకు రూ. 8.88 లక్షల ఉపకార వేతనాలు గా పంపిణీ చేయనున్నారు. ఇందులో రూ. 4.30 లక్షల ను తులసి సీడ్స్ , "కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్ " ద్వారా 130 మంది పేద విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం వినన్నపేట లోని వికాస్ డిగ్రీ కళాశాల ఆవరణ లో ఆదివారం మధ్యాహ్నం ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమానికి తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఈ సభలో విద్యార్థులకు ఆయన ఉపకార వేతనాలను అందజేస్తారని తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర తెలిపారు..

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**సబ్ కలెక్టర్ సంజనాసింహా**

తెనాలి, మేజర్ న్యూస్ రెడ్ క్రాస్ సంస్థ సేవా కార్యక్రమాలు అభినందనీయమని సబ్ కలెక్టర్ సంజనా సింహ పేర్కొన్నారు. మండలంలోని అంగలకుదురు గ్రామంలోని ముక్తి ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్ లో శనివారం రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనా సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెడ్ క్రాస్ తెనాలిశాఖ కార్యదర్శి ముమ్మలనేని భానుమతి అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తనతో పాటు తన తోటి వారి కోసం కూడా ఆలోచించి సహకరించే విధానం ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. విద్య ఆవశ్యకతను గుర్తించిన, స్కూల్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం 250 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హ్యాపీ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ పవని ప్రియాంక,రెడ్ క్రాస్ సభ్యులు కుర్రా శ్రీనివాసరావు, విజయలక్ష్మి,మానేపల్లి బుచ్చిబాబు, సూరె సాంబశివరావు, స్కూల్ కరస్పాండెంట్ జైపాల్, రెడ్ క్రాస్ కోశాధికారి శ్రీమన్నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.


# ఫించన్ల నగదు లో లక్ష రూపాయల మిస్సింగ్...?

**వినుకొండ, మేజర్ న్యూస్**




తారీఖున లబ్ధిదారులకు పంచవలసిన సామాజిక ఫించన్ల లోని నగదు కొంత మిస్సింగ్ అయినట్లు సమాచారం... పట్టణంలోని ఒక సచివాలయ సిబ్బంది శుక్రవారం ఒక బ్యాంక్ నుంచి నగదు డ్రా చేసుకుని వచ్చి ఫించన్లు పంపిణీ నిమిత్తం సిబ్బందికి పంచిన అనంతరం గమనించగా అందులో ఒక లక్ష రూపాయలు నగదు మిస్సింగ్ అయినట్లు గుర్తించారు... ఈ సంఘటన పై పోలీసులకు సమాచారం అందించారు... అయితే నగదు బ్యాంకు నుంచి డ్రా చేసే సమయంలోనా, సచివాలయం లోనా ఎక్కడ మిస్సింగ్ అయినవి తెలియలేదు... ఈ సంఘటన పై సచివాలయ సిబ్బంది ని వివరణ అడగ్గా సరైన సమాధానం తెలపలేదు, మున్సిపల్ అధికారిని అడగ్గా నా దృష్టికి రాలేదని తెలిపారు.... ఇంతకీ నగదు ఎక్కడ మిస్సింగ్ అయినవి, బ్యాంకు వద్ద నా... సచివాలయంలోనా...???... పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# నేడు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆత్మీయ సమావేశం



వినుకొండ మేజర్ న్యూస్:– కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో ఆదివారం వినుకొండలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు పంచుమర్తి భూపతిరావు. ఆలపాటి విజయం కాంక్షిస్తూ సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పంచుమర్తి భూపతి రావు కోరారు. ఈ మేరకు శనివారం వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సంక్రాంతి శుభాకాంక్షలు..

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

www.suryaa.com

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |